# మానవుని పతనము

## The Fall of Man

**పాఠ్యోద్దేశము:** ఆదాము యొక్క అతిక్రమం ద్వారా పాపము మరియు మరణము ఈ లోకములోనికి వచ్చెనని మరియు దాని వలన మానవాళికి కలుగు సాధారణ ఫలితములను చూపించుట.

**లేఖనము:** రోమా 5:12-21.

## ఉపోద్ఘాతము

లోకరాజ్యంలో "ఆదామునందు" ఉన్న సమస్యలు మరియు "క్రీస్తునందు" ఆదాము స్వభావముతో ఉన్న మానవుని కొరకైన ఆశీర్వాదముల మధ్య వ్యత్యాసమును మన లేఖన భాగము తెలియపరుస్తుంది. కాబట్టి ఈ వాక్యభాగమునుండి మనము రెండు పాఠములను చూడబోతున్నాము, "ఆదాము రాబోవు వానికి గురుతైయుండెను" అను దాని యొక్క వేరైన విభాగము(dichotomy)లో ఒక్కో భాగాన్ని చూడ బోతున్నాము, రోమా 5:14. మొదటి భాగములోని రెండు మరియు మూడు పాఠములలో ఈ లేఖనముల నుండి రెండు పాఠములను మనము అభ్యసించామని కూడా గమనించవలెను. ఈ పాఠముతోను మరియు దీని తరువాత పాఠముతోను ఆ పాఠములు సంబంధమును కలిగియున్నవని గుర్తించి వాటిని పరిశీలించుము. ఈ గత పాఠములలో ఆదాము క్రీస్తుకు గురుతైయున్న దృక్పథంతో వారి వారసత్వపు సమస్యలు మరియు ఆశీర్వాదములు చెప్పబడెను. కాబట్టి, ఈ విషయములను మన మనస్సున కలిగియుండి మానవుని పతనము అనే ఈ పాఠమును సమీపించుదుము.

పౌలు ఈ ఆలోచన సరళిని "ఇట్లుండగా" అను మాటతో ప్రారంభించుచున్నాడు. "చెప్పబడిన వాటి ఆధారముగా" అని అక్షరార్థముగా దాని అర్థము. "ఇట్లుండగా" అను మాటను ఈ పత్రిక గ్రంథకర్త ఎంతగా పరిగణలోనికి తీసుకొనెనంటే బహుశ అది చర్చించదగినది. అయిననూ, అతడు రోమా 3:21 నుండి మన వాక్యభాగము వరకు చెప్పినదంతయు అని భావము కలిగియున్నాడు.

"ఇట్లుండగా" అను దాని తర్వాత "ఏలాగు" అనేది మొదటి పదము. ఇట్లుండగా మరియు ఏలాగు అను ఆ మాటలు సరిపోలుస్తు ఒక విభాగమును తెలియజేస్తున్నాయి. అతిక్రమముల వలన "ఆదామునందు" అభివృద్ధి మరియు "క్రీస్తునందు" దేవుని ఆశీర్వాదముల మధ్య అది సరిపోలికగా ఉన్నది. 17వ వచనములో ఆశీర్వాదము చూపబడినది, అది దేవుని నీతిదానము. దేవుని నీతి అను అంశముపై రోమా 3:21 నుండి 5:11 వరకు సుదీర్ఘమైన ప్రసంగము గ్రంథకర్త చేత ఇవ్వబడినది. ఆదాము పతనమునకు ఫలితముగా వచ్చిన మన సమస్యల కారణముగా ఈ దానము (gift) మనకు చాలా ప్రాముఖ్యమైనదిగా కనబడును.

12వ వచనములో ఉన్న "ఇట్లుండగా, ఏలాగు" అను మాటలను బట్టి ఇప్పటికే "క్రీస్తునందు"న్న దేవుని నీతిని గూర్చి పౌలు చెప్పాడని సంక్షిప్త పరచగలము. అలాగే, గంభీరమైన బహుమానము క్రీస్తుద్వారా క్రైస్తవులకు అందుబాటులో ఉన్నది. పాపము మరియు మరణము ఈ లోకములోనికి మరియు మన మీదికి ఒక్క మనిషి ద్వారా వచ్చెను. ఆ వ్యక్తి పేరు ఆదాము. ఆదాము "రాబోవు వానికి గురుతైయుండెను" (14వ వచనం). పాపము ఏలాగు ఆదాము ద్వారా లోకములోనికి ప్రవేశించెనో మరియు పాపము ద్వారా మరణము ఏలాగు ప్రవేశించెనో దేవుని నీతి ఇప్పుడు యేసుక్రీస్తు ద్వారా బయలుపరచబడెను (12వ వచనం). "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" కనుక కృప అనునది చాలా అవసరమైయున్నది. రోమా 3:23.

మన లేఖనము చెప్పుచున్నది ఏమిటంటే శారీరకముగా మనమందరము ఆదామునకు సంబంధించిన వారము కనుక మానవుని పతనము జరిగినది (అపొ. కార్య.17:26). ఇది "క్రీస్తునందు" ఆయనతో మనకు గల సంబంధమును బట్టి ఈ సమస్యలను దేవుడు జోక్యము చేసుకొను కృపతో క్రీస్తు ద్వారా సరిపోలుస్తుంది. ఈ రీతిగా ఆదాము యేసుకు గురుతైయుండెను. మన చివరి శ్వాస యొక్క స్వభావము ప్రకారము మనము ఒకరికొకరము సంబంధులమైయున్నాము.

మరలా, "ఏలాగు" అనుమాట ఒక వ్యత్యాసమును ఎలా సూచిస్తుందో గమనించండి. మనకు క్రీస్తుద్వారా వచ్చిన దేవుని కృపకు వేరైన వ్యత్యాసమును ఒక ప్రక్కన దేవుని నీతిపై ఉన్న మన గత పాఠములలో చూసాము. ఈ పాఠములో మరొక ప్రక్క చూద్దాం. మనమందరము పాపులుగా ఎలా మారితిమో అనునదే మరొక ప్రక్క ఉన్నది, కాబట్టి ఆదాము అతిక్రమముల వలన దేవునిలో మృతులమైయుంటిమి.

## పాఠము

12వ వచనమును మరలా చూచెదము, పాపము మరియు మరణము ఈ లోకములో భాగము కానటువంటి సమయమొకటి ఉండినట్లుగా చూస్తాము. అయితే ఆదాము పాపము చేసిన తరువాత మరణము పాపమును బట్టి మనుష్యులందరి పైకి వచ్చెను. 13వ వచనములో, ధర్మశాస్త్రము (దేవుడు మోషేకిచ్చిన ధర్మశాస్త్రము వంటిది) నుండి మానవుడు స్వేచ్ఛాపరుడైయున్న సమయమొకటి యున్నట్లుగా మనము గ్రహించుచున్నాము. ఇది ఆదాము నుండి మోషే వరకు ఉన్న సమయము. సీనాయి పర్వతము మీద దేవుడు మోషేకు ధర్మశాస్త్రమును ఇచ్చెను. మోషే కాలము నుండి సిలువపై యేసు మరణించువరకు దేవుని ప్రజలపై ధర్మశాస్త్రము ఒక గృహనిర్వాహకుని వలె ఉండెను (గలతీ. 4:2). ఆ రీతిగా దేవుడు మానవునితో వ్యవహరించాడు.

ఇప్పుడు దేవుని ప్రజలపై క్రీస్తు పరిపాలిస్తున్నాడు. "క్రీస్తునందు" అను రాజ్యము స్థాపించబడకమునుపు వృద్ధియైన సమస్యలన్నిటినుండి మనము విడుదల పొంది యున్నాము. క్రీస్తునందు అను రాజ్యమును క్రీస్తు నామంలో దేవుడే స్థాపించెను. సృష్టి ఆరంభము నుండి మానవునితో దేవుడు వ్యవహరించిన వివిధ పద్ధతులను ఈ క్రింద ఉన్న పటములో మనము చూడగలము.

| **ఏదెనుతోటలో<br>ఆదాము& హవ్వ** | | **ఆదాము నుండి<br>మోషేవరకు** | **మోషే నుండి<br>క్రీస్తు మరణము<br>వరకు తిరిగివచ్చువరకు** | **క్రీస్తుపునరుత్థానము<br>నుండి మరలా ఆయన** |
|---|---|---|---|---|
| పాపములేదు | **మా<br>న<br>వ<br>ప<br>త<br>న<br>ము** | మెల్కీసెదెకు<br>యాజకత్వము | లేవీయ<br>యాజకత్వము | క్రీస్తుయొక్క<br>యాజకత్వము |
| మరణములేదు | | జంతువుల<br>బల్యర్పణ | ధర్మశాస్త్రము:<br>పదిఆజ్ఞలు<br>మరియు ఇతర<br>నియమాలు | జీవమునిచ్చు<br>ఆత్మయొక్క నియమము |
| బల్యర్పణలేదు | | నాశనముకానటు వంటి<br>జీవము యొక్క శక్తి<br>ప్రకారం యాజకత్వము | జంతువుల<br>బల్యర్పణ | యేసే బల్యర్పణ |

గమనిక: విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను సిద్ధాంతము పతనము మొదలుకొని ఇప్పటివరకు కృపాసిద్ధాంతమైయున్నది.

పైనఉన్న ప్రతి కాలమును మరియు ప్రతి వరుసలో మానవుని కొరకు ఉన్న దేవుని కార్యక్రమమును పరిశీలించెదము.

**ఏదెనుతోట :**

ఈ పరమానందకరమైన యుగమును గూర్చి తెలుసుకొనుటకు ఆదికాండము యొక్క మొదటి మూడు అధ్యాయములను అభ్యాసము చేయుట అవసరము. సృష్టి అంతటిని ఆజ్ఞాపించుటలో మానవునితో దేవునిచేత ప్రకృతి నియమములు పనిచేయుట ప్రారంభించబడెను (కీర్తన 8). పాపము మరియు మరణము తెలియజేయబడలేదు గనుక దేవుడు ఆదాము హవ్వలను దర్శించెను. జీవవృక్షము అక్కడ ఉండెను. మానసిక / ఆత్మీయ వాతావరణము ఇలా ఉన్నదని వివరించవచ్చు: భయము లేదు, మరణము లేదు మరియు దేవుడు అక్కడ ఉండెను.

వారు మంచి చెడుల తెలివిని కలిగియుండలేదు; అయిననూ, ఏదెను తోటలో మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము ఉండెను. అయితే ఈ వృక్షము యొక్క ఫలమును తినవద్దని దేవుడు ఆదాము మరియు హవ్వలకు చెప్పెను. వారు దేవునికి అవిధేయులైరి. వారు నిబంధనను అతిక్రమించినవారైరి. ఆదాము తర్వాత పుట్టిన ప్రజలందరు మంచి చెడులను గూర్చిన తెలివిని కలిగియున్నారు. ఎందుకంటే ఆదాము మరియు హవ్వలు దీనిని పొందియుండిరి. మానవాళి అన్నింటిని తెలుసుకొనిన వారుగా మారెను. కనుక, మనము జాగ్రత్తగా నుండుటకై శిక్షణ పొందవలసియున్నది (రోమా 16:20; హెబ్రీ. 5:14). మన కళ్లు నెత్తిమీద పెట్టుకొని ఏదో ఒకలా మన జీవితము దానికదే పనిచేయాలని తలంచలేము.

అందుకని మరణము మనుష్యులందరికి వ్యాపించెను ఎందుకంటే ఒకానొక పరిపక్వత సమయమునొద్ద ప్రజలందరు చెడును ఎన్నుకుంటారు. మరియు పాపులుగా మారి ఆత్మీయముగా చనిపోవుదురు (12వ వచనం). మనుష్యులందరికి భౌతిక మరణం వచ్చును. ఎందుకంటే ఆదాము హవ్వల వలెనె మనము జీవవృక్షము నుండి వేరుచేయ బడితిమి. బైబిలునందు జీవితము యొక్క పరిణామ క్రమమును చూచుటకు వీటిని చదువుము. ఆది. 3:22-24; ప్రకటన 22:12-15.

**ఆదాము నుండి మోషే వరకు:**

ఈ సమయము నందు మోషే ధర్మశాస్త్రము వంటి ధర్మశాస్త్రము లేదు. అప్పటికీ మరణము ఏలుబడి చేయు ఒక శక్తిగా నుండెను. అయితే వారు ఆదాము హవ్వలు ప్రత్యక్షమైన ఆజ్ఞకు అవిధేయులై పాపము చేసినట్లుగా పాపము చేయలేదు. మానవాళి యొక్క పతనము తరువాత ప్రజలందరు పాపము చేసారు. ఎందుకంటే మనము మంచి చెడ్డల తెలివిని కలిగియున్నాము. చెడును ఎన్నుకోవటమును మనము తప్పించుకోలేము. ఆదాము దేవుని ఆజ్ఞకు వ్యతిరేఖముగా ఎన్నుకొని పాపిగా మారెను. కాబట్టి అవకాశమనునది లేకుండగానే ఇతర ప్రజలందరు పాపులుగా మారియున్నారు. లేదా మారుతున్నారు (14వ వచనం). ఆదాము యొక్క అతిక్రమమునకు ప్రతిగా చాలామంది చనిపోయారు. ఎందుకంటే చాలా మంది మంచి చెడ్డల తెలివితోనే జన్మించారు. వారు మనస్సునందు హృదయము నందు మరియు మనస్సాక్షి యందు పరిపక్వత చెందిన తరువాత వారు తమ జీవితములను దేవుని శిక్షావిధి క్రింద పాపులుగా జీవిస్తారు (15, 16 వచనాలు). ఈ కాలములో ప్రజల పాపములు ఆరోపించబడలేదు. ఎందుకంటే పాపిని ఆరోపించు లేదా ఒప్పింపచేయునటువంటి చట్టము ఏదియు లేదు; అయిననూ, మరణము పాపమునకు ప్రతిఫలముగా నుండెను (రోమా 5:13,14). జీవనియమము ఉండెను, కాని అది ఒప్పింపచేయ లేదు (ఆది. 26:5; 1 కొరింథీ. 6:12; 10:23).

**మోషే నుండి సిలువ వరకు :**

*అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను.* *రోమా 5:20.*

*ప్రతినోరు మూయబడునట్లును, సర్వలోకము దేవుని శిక్షకు పాత్రమగునట్లును, ధర్మశాస్త్రము చెప్పుచున్న వాటినన్నిటిని ధర్మశాస్త్రమునకు లోనైన వారితో చెప్పుచున్నదని యెరుగుదుము.*

*ఏలయనగా ధర్మశాస్త్రసంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది.*
*రోమా 3:19, 20.*

*కాబట్టి మనము విశ్వాసమూలమున నీతిమంతులమని తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను.* *గలతీ. 3:24*

రోమా 7వ అధ్యాయము యొక్క తరువాత అభ్యాసములో మోషే ధర్మశాస్త్రమును గూర్చిన మరింత చర్చ ఉంటుంది. అయిననూ, 13వ వచనములో గమనించబడ వలసినది ఏమిటంటే ధర్మశాస్త్రము లేనట్లయితే ఆరోపణ లేదు. అంటే పాపిని ఒప్పింపచేయుట అనునది లేదు. ఎందుకంటే మోషే పొందుకొన్న ధర్మశాస్త్రము ఇప్పింప చేస్తుంది, ఈ రీతిగా ధర్మశాస్త్రము పాపము యొక్క శక్తిగా ఉన్నది (1 కొరింథీ. 15:56).

**అంత్యదినములు:**

ఇది మన స్వంత యుగము. ఇది మన తరువాత పాఠము యొక్క అంశమైఉంటుంది. 21వ వచనము చూచుటను బట్టి ఈ పాఠమును సంక్షిప్తపరచెదము. "మరణము నందే పాపము ఏలెను". విశ్వాసము చేత నడువని ఆదాము నందు ఉన్న మనష్యుని యొక్క సాధారణ స్థితి అదే. ఆదాము నుండి ఇప్పటివరకు విశ్వాసము చేత నడుచువారు నీతిమంతులుగా ఎంచబడిన మనష్యులను మన పట్టికలో గమనించెదము. దయచేసి హెబ్రీ. 11వ అధ్యాయమును చదువుము. అవిశ్వాసములో ఉన్నవారు వాస్తవముగా పాపులుగా ఎంచబడుదురు. పాపులుగా ఉండి ఏమి చేయ లేరు. కాని వారు విశ్వాసము చేత నడువగలరు. చివరి సంక్షిప్తము ఏమిటంటే విశ్వాసము చేత నడువని వారందరు మృతులు (దేవుని నుండి వేరుచేయబడినవారు), వారి పాపమే వారి యజమాని. క్రీస్తులేకుండా "ఆదామునందు" ఉన్న అట్టి మిలియన్ల ప్రజలకు మనము తప్పక సహాయము చేయడానికి క్రైస్తవులమైన మనకు మన రాజు ఆజ్ఞ ఉన్నది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. రోమా 5:12లో "ఇట్లుండగా" అను పదమును రోమా పత్రిక యొక్క ముందటి భాగము ఎలా పరిగణలోనికి తీసుకొనెను.
2. "ఏలాగు" అనుమాట యొక్క ఆవశ్యకత ఏమిటి?
3. రోమా 3:21-5:12 వరకు ఉన్న ప్రాముఖ్యమైన అంశము ఏమిటి?
4. ఆదాము నుండి ఈ లోకములోనికి ఏమి వచ్చెను? క్రీస్తుద్వారా ఏమి వచ్చెను?
5. ఆదామునందు పరిపక్వత చెందిన ప్రజలందరి పతనము అనివార్యమైనది. ఎందుకు?
6. ఆదాము క్రీస్తుకు ఎలా గురుతైయుండెను ?
7. మోషే ధర్మశాస్త్రము ఎందుకు ఇవ్వబడెను?
8. మన వాక్యభాగము నుండి "ఆదామునందు" ఉన్న పరిస్థితులను సంక్షిప్తపరచుము.